


PRGI NO: TGTEL/25/A5314

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | గురువారం 11, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 165 | పేజీలు : 8 , వెల.2.00



## భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం..

# చరిత్రలో నిలిచే రోజు

- ప్రపంచంలోనే గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు
- ఆధునిక భారత్‌కు నూతన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




2 లో..

భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం.. చరిత్రలో నిలిచే రోజు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం ప్రారంభంకానుంది. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు పడనుందన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కేవలం 6 నెలల్లోనే రికార్డు సమయంలో భవనం పూర్తైందన్నారు.



## భారత్‌లో స్టార్‌లింక్ సేవలు ఇప్పట్లో లేనట్టేనా.. మస్క్ బృందం స్పందన ఏంటంటే..

ఎలాన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింక్ భారత్‌లోకి ప్రవేశించేందుకు ఎప్పట్నుంచో ప్రయత్నిస్తోంది. అయితే స్టార్‌లింక్‌కు తుది అనుమతుల ప్రక్రియను కేంద్రం తాత్కాలికంగా నిలిపివేసినట్లు వార్తలు వస్తున్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని భద్రతా సంస్థలు స్టార్‌లింక్‌కు అవసరమైన చివరి క్లియరెన్స్ ఇవ్వకుండా నిలిపివేశాయని తెలుస్తోంది,

2

## మీనాక్షి నామినేషన్ తిరస్కరణ..

# సీఈసీని ఆశ్రయించిన కాంగ్రెస్ నేతలు..



2

రాజ్యసభ ఎన్నికలకు ముందు తగిలిన ఎదురుదెబ్బపై పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకుంది. మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్ ను కలిసి తమ అభ్యంతరాలను తెలియజేసింది. నామినేషన్ దాఖలు సమయంలో తెలంగాణలో పెం డింగ్‌లో ఉన్న ఒక కేసుకు సంబంధించిన వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది



2

## రాహుల్ గాంధీని కలిసిన అభిషేక్ బెనర్జీ

తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ని కలిశారు. నేపథ్యంలో రాహుల్‌ను అభిషేక్ బెనర్జీ కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## నెహ్రూ రికార్డును అధిగమించిన

# మోదీ.. ప్రధానిగా సరికొత్త చరిత్ర

భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ బ్రేక్ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందిస్తున్న రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని ఆయన కొనియాడారు.

2



## ప్రజాసేవ అనేది సుపరిపాలనకు

# పెద్ద పరీక్ష

- అవిశ్రాంతంగా పనిచేసినప్పుడే ప్రజా విశ్వాసాన్ని చూరగొంటారు
- ప్రజలు ప్రేమ, నమ్మకం, ప్రజాదరణతో సుదీర్ఘ పాలన
- ప్రధాని పదవిలో చరిత్ర సృష్టించిన మోదీ..
- మంత్రివర్గం స్టాండింగ్ ఒవేషన్, తీర్మానం

వివరాలు 2లో..



భారత ప్రధానిగా సుదీర్ఘకాలం పాటు పదవిలో కొనసాగుతూ చరిత్ర సృష్టించినందుకు నరేంద్ర మోదీ ని అభినందిస్తూ కేంద్ర మంత్రివర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. బుధవారంనాడిక్కడ జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ప్రధానమంత్రిని అభినందిస్తూ మంత్రులంతా లేచి నిలబడి చప్పట్లతో 'స్టాండింగ్ ఒవేషన్' ఇచ్చారు.

## కో-లివింగ్ హాస్టల్స్‌పై కమిటీ వేయాలి: ప్రభుత్వ సలహాదారు వీహెచ్



ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు కలిసి ఉండే 'కో లివింగ్ హాస్టల్స్' సంస్కృతిపై సర్వత్రా చర్చ నడుస్తున్న వేళ.. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ హాస్టల్స్ నిర్వహణ తీరు, అక్కడ అసలు ఏం జరుగుతోంది, యువత ఏ విధంగా ప్రభావితమవుతోంది అనే అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వార్త 2లో



## మమతకు షాక్.. టీఎంసీకి మరో ఎంపీ రాజీనామా..

మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సుష్మితా దేవ్ తాజాగా రాజీనామా చేశారు. ఈ వారంలో టీఎంసీకి రాజీనామా చేసిన రాజ్యసభ రెండో ఎంపీగా సుష్మిత నిలిచారు. ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేల తిరుగుబాటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న టీఎంసీకి ఇది మరో పెద్ద ఎదురుదెబ్బసుష్మితా దేవ్ 2021లో కాంగ్రెస్‌ను వీడి తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు.

2

## పీసా చట్టం.. ఆదివాసీల నిర్ణయాధికారానికి

# రక్షణ కవచం

2




పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. గ్రామసభలను బలోపేతం చేసి గిరిజన హక్కులను కాపాడాలన్నారు. ఈరోజు( బుధవారం) రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభించి... ప్రసంగించారు.

# భారత్‌లో స్టార్‌లింక్ సేవలు ఇప్పట్లో లేనట్టేనా.. మస్క్ బృందం స్పందన ఏంటంటే..

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఎలాన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింక్ భారత్‌లోకి ప్రవేశించేందుకు ఎప్పట్నుంచో ప్రయత్నిస్తోంది. అయితే స్టార్‌లింక్‌కు తుది అనుమతుల ప్రక్రియను కేంద్రం తాత్కాలికంగా నిలిపివేసినట్లు వార్తలు వస్తున్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని భద్రతా సంస్థలు స్టార్‌లింక్‌కు అవసరమైన చివరి క్లియరెన్స్ ఇవ్వకుండా నిలిపివేశాయని తెలుస్తోంది, .ఇరాన్‌లో అధికారిక లైసెన్స్ లేకపోయినా, అక్కడ జరిగిన ఘర్షణల్లో స్టార్‌లింక్ టెర్మినల్స్‌ను ఉపయోగించారనే నివేదికలు భారత అధికారుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. స్టార్‌లింక్ ఇప్పటికే భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించేందుకు అవసరమైన కొన్ని అనుమతులు పొందినప్పటికీ, వాణిజ్య సేవలు ప్రారంభించడానికి ఇంకా తుది భద్రతా ఆమోదం లభించలేదు. ఇప్పుడు ఆ ప్రక్రియ నిలిచిపోయినట్టు వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వార్తలు పూర్తిగా అవాస్తవాలని స్టార్‌లింక్ కొట్టిపడేసింది. భారత ప్రభుత్వంతో జరుగుతున్న చర్చలు సానుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉన్నాయని కంపెనీ పేర్కొంది.ారత మార్కెట్లో ప్రవేశించేందుకు అవసరమైన అనుమతుల ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించింది. 'నిరాధార కథనాలకు పూర్తి విరుద్ధంగా భారత ప్రభుత్వంతో వేగంగా చర్చల ప్రక్రియ కొనసాగుతోంది. మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చింది. సేవలు అందించేందుకు అవసరమైన అన్ని నియంత్రణ, సమ్మతి ప్రక్రియల విషయంలో ప్రభుత్వంతో పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాం' అని స్టార్‌లింక్ బిజినెస్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ లారెన్ డ్రేయర్ ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# మమతకు షాక్.. టీఎంసీకి మరో ఎంపీ రాజీనామా..

పశ్చిమబెంగాల్ అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సుష్మితా దేవ్ తాజాగా రాజీనామా చేశారు. ఈ వారంలో టీఎంసీకి రాజీనామా చేసిన రాజ్యసభ రెండో ఎంపీగా సుష్మిత నిలిచారు. ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేల తిరుగుబాటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న టీఎంసీకి ఇది మరో పెద్ద ఎదురుదెబ్బసుష్మితా దేవ్ 2021లో కాంగ్రెస్‌ను వీడి తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం పార్టీ తరఫున రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఇటీవలి కాలం వరకు మమతకు ఆత్మీయురాలిగా మెలిగారు. హఠాత్తుగా పార్టీకి రాజీనామా చేశారు. టీఎంసీకి చెందిన కొందరు తిరుగుబాటు ఎంపీలు ప్రత్యేక పార్లమెంటరీ బ్లాక్ ఏర్పాటు చేసి ఎన్డీయేకు మద్దతు ఇవ్వనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. ఈ పరిణామాల మధ్య సుష్మితా దేవ్ రాజీనామా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవలి కాలంలో పార్టీకి చెందిన పలువురు నేతలు మమతా బెనర్జీ నాయకత్వంపై బహిరంగ విమర్శలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలవడంతో చాలా మంది నేతలు పార్టీని వీడుతున్నారు. సోమవారం నాడు, సీనియర్ తృణమూల్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సుఖేందు శేఖర్ రాయ్ రాజీనామా ప్రకటించారు.

# మీనాక్షి నామినేషన్ తిరస్కరణ.. సీఈసీని ఆశ్రయించిన కాంగ్రెస్ నేతలు..

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

రాజ్యసభ ఎన్నికలకు ముందు తగిలిన ఎదురుదెబ్బపై పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకుంది. మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ)ను కలిసి తమ అభ్యంతరాలను తెలియజేసింది. నామినేషన్ దాఖలు సమయంలో తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఒక కేసుకు సంబంధించిన వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ అంశాన్ని పరిశీలించిన రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తిరస్కరించారు. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్య అని ఆరోపించింది. కాంగ్రెస్ సీనియర్ నేతలు ఎన్నికల సంఘం కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. నామినేషన్ తిరస్కరణ వ్యవహారంపై న్యాయపరంగా పోరాడేందుకు సిద్ధమవుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.

# రాహుల్ గాంధీని కలిసిన అభిషేక్ బెనర్జీ

న్యూఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ని కలిశారు. టీఎంసీలో నెలకొన్న రాజకీయ సంక్షోభం, ఎంపీల రాజీనామాల పర్వం కొనసాగుతున్న నేపథ్యంలో రాహుల్‌ను అభిషేక్ బెనర్జీ కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనికి ఒక రోజు ముందు కాంగ్రెస్ పార్లమెంటరీ చీఫ్ సోనియాగాంధీని ఆమె నివాసంలో టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కలుసుకున్నారు. అందుకు కొనసాగింపుగానే అభిషేక్ బెనర్జీ రాహుల్‌ను కలుసుకున్నట్టు చెబుతున్నారు.

### వేగంగా మారుతున్న సమీకరణలు

టీఎంసీలో చెలరేగిన తుపాను బుధవారంనాడు కూడా కొనసాగింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సుస్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ వెంటనే అస్సాం ముఖ్యమంత్రి హింత బిశ్వశర్మను ఢిల్లీలో కలుసుకున్నారు. దీంతో ఆమె బీజేపీలో చేరే అవకాశం ఉందనే ఊహాగానాలు నెలకొన్నాయి. దీనికి ముందు ఈనెల 8న టీఎంసీ రాజ్యసభ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ రాజీనామా చేశారు. సుమారు 20 మంది లోక్‌సభ ఎంపీలు తిరుగుబాటు చేయడంతో టీఎంసీలో చీలిక అనివార్యం కానుందనే ఊహాగానాల మధ్య రాజ్యసభ ఎంపీల రాజీనామా పర్వం కొనసాగుతుండటం ఆ పార్టీని ఆందోళనకు గురిచేస్తోంది. ఇండియా కూటమి ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైన సమయంలోనే టీఎంసీ లోక్‌సభ ఎంపీల తిరుగుబాటు సంచలనమైంది. ఈ పరిణామాల నేపథ్యంలో టీఎంసీ అగ్రనేతలు వరుసగా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వాన్ని కలుస్తున్నారు. అభిషేక్ బెనర్జీ, రాహుల్ సమావేశంలో ప్రధానంగా ఇండియా కూటమిలో సమన్వయం, టీఎంసీలో తిరుగుబాట్లు, పునరుద్ధరణ చర్యలపై చర్చించినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేల ఫోర్జరీ సంతకాల కేసులో ఈడీ సోదాల నేపథ్యంలో అభిషేక్ బెనర్జీని అరెస్టు చేసే అవకాశాలు కూడా ఉన్నాయనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి.



# భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం..చరిత్రలో నిలిచే రోజు

## ప్రపంచంలోనే గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు

## ఆధునిక భారత్‌కు నూతన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సమాచార యోగి ప్రతినిధి



భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం.. చరిత్రలో నిలిచే రోజు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం ప్రారంభంకానుంది. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు పడనుందన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కేవలం 6 నెలల్లోనే రికార్డు సమయంలో భవనం పూర్తైందన్నారు. ఆధునిక భారత్‌కు నూతన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ ఉండనుందని సీఎం తెలిపారు. ప్రపంచంలోనే గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రణాళిక, సాంకేతికత, సుస్థిర అభివృద్ధికి ప్రతీకగా ఫ్యూచర్ సిటీ మారబోతోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ డెవలప్మెం ట్ అథారిటీ కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిం చనున్నారు. రూ.20 కోట్లతో 15 వేల చదరపు అడుగల విస్తీర్ణంలో ఖీజణూ భవన నిర్మాణం జరిగింది. ప్రారంభానికి ముందే ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి నెట్ జీరో భవనంగా గుర్తింపు పొందిన విషయం తెలిసిందే.

# ప్రజాసేవ అనేది సుపరిపాలనకు పెద్ద పరీక్ష

## అవిశ్రాంతంగా పనిచేసినప్పుడే ప్రజా విశ్వాసాన్ని చూరగొంటారు

## ప్రజలు ప్రేమ, నమ్మకం, ప్రజాదరణతో సుదీర్ఘ పాలన

## ప్రధాని పదవిలో చరిత్ర సృష్టించిన మోదీ..

## మంత్రివర్గం స్టాండింగ్ ఒవేషన్, తీర్మానం

న్యూఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

భారత ప్రధానిగా సుదీర్ఘకాలం పాటు పదవిలో కొనసాగుతూ చరిత్ర సృష్టించినందుకు నరేంద్ర మోదీ ని అభినందిస్తూ కేంద్ర మంత్రివర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. బుధవారంనాడిక్కడ జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ప్రధానమంత్రిని అభినందిస్తూ మంత్రులంతా లేచి నిలబడి చప్పట్లతో 'స్టాండింగ్ ఒవేషన్' ఇచ్చారు. ప్రధానమంత్రి 4,399 రోజుల సుదీర్ఘ పాలన అభినందనీయమని కొనియాడారు. తొలి సార్వత్రిక ఎన్నికల తర్వాత అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 4,398 రోజులు పదవిలో కొనసాగారు. ఆ రికార్డును ప్రధానమంత్రి మోదీ నేటితో అధిగమించారు.



సుపరిపాలనే అది పెద్ద పరీక్ష

ప్రజాసేవ అనేది సుపరిపాలనకు అదిపెద్ద పరీక్ష అని ప్రధానమంత్రి మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. వినయం, అంకితభావం, కర్తవ్య దీక్షతో అవిశ్రాంతంగా పనిచేసినప్పుడే ఎవరైనా ప్రజా విశ్వాసాన్ని చూరగొంటారని పేర్కొన్నారు. ప్రధానమంత్రిగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ, విదేశీ ప్రముఖులు పలువురు మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి మోదీ 12 ఏళ్ల పాలనను మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రశంసించారు. వలస పాలకుల హయాంలో ఏర్పడిన న్యూనతను సమర్థవంతంగా ప్రస్తుత ప్రభుత్వం అధిగమించిందంటూ అభినందించారు. కోట్లాది మంది ప్రజలు ప్రేమ, నమ్మకం, ప్రజాదరణతో సుదీర్ఘ పాలన అందించిన క్రెడిట్ ప్రధానమంత్రి మోదికి దక్కుతుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసించారు. సాధికారక, అభ్యుదయం, అభివృద్ధి, స్వయం సమృద్ధి భారత్ నిర్మాణంలో మోదీ 4,399 రోజుల ప్రయాణం ఒక సువర్ణాధ్యాయమని అన్నారు. మోదీ 12 ఏళ్ల సుదీర్ఘ పాలన ముగించుకున్న విశిష్ట సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, మన్సుక్ మాండవీయ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా పలుదేశాల నుంచి కూడా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం అభినందన సందేశం పంపారు. ప్రపంచ వేదికగా ఆర్థికంగా, సాంకేతికంగా, సైనికపరంగా ఎదుగుదలను సాధించడంలో భారతదేశ నాయకుల కృషిని ప్రశంసించారు. ప్రధానమంత్రి రాజకీయ ప్రయాణాన్ని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ శ్లాఘించారు. ఎన్నికైన ప్రధానిగా దేశానికి సుదీర్ఘకాలం సేవలందించిన నరేంద్ర మోదీని అభినందించారు. దశాబ్దాలుగా ఆయన అందిస్తున్న ప్రజాసేవ, నాయకత్వానికి ఇదొక నిదర్శనమని అన్నారు. మోదీకి 'ఆల్ ద బెస్ట్' చెప్పారు.

# నెహ్రూ రికార్డును అధిగమించిన మోదీ.. ప్రధానిగా సరికొత్త చరిత్ర

కరీంనగర్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ బ్రేక్ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందిస్తున్న రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని ఆయన కొనియాడారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. 'రాబోయే 2047 సంవత్సరం వరకూ నరేంద్ర మోదీయే దేశ ప్రధానిగా కొనసాగాలి. విప్లవాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్టలు శరవేగంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్‌ను 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడం ఖాయం' అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందించారు. ఆ వివాదం పూర్తిగా ఎన్నికల కమిషన్ (జుజ×) పరిధిలోని అంశమని, చట్టప్రకారం ఈసీనే దానిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# కో-లివింగ్ హాస్టల్స్‌పై కమిటీ వేయాలి: ప్రభుత్వ సలహాదారు వీహెచ్

హైదరాబాద్,

ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు కలిసి ఉండే 'కో లివింగ్ హాస్టల్స్' సంస్కృతిపై సర్వత్రా చర్చ నడుస్తున్న వేళ.. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ హాస్టల్స్ నిర్వహణ తీరు, అక్కడ అసలు ఏం జరుగుతోంది, యువత ఏ విధంగా ప్రభావితమ వుతోంది అనే అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వీహెచ్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం నడుస్తున్న కో-లివింగ్ హాస్టల్స్‌లో అసలు ఏం జరుగుతుందో క్షుణ్ణంగా పరిశీలించాలి. అక్కడ చోటుచేసుకుంటున్న పరిస్థితులపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి. అలా చేసిన తర్వాతే వాటిని పూర్తిగా రద్దు చేయాలా? లేక కఠినమైన నిబంధనలను అమలు చేయాలా? అన్న విషయంపై స్పష్టత వస్తుంది. ఇలాంటి హాస్టల్స్ పరిధిలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే సమాజంలో, మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కో-లివింగ్ హాస్టల్స్‌లో అమ్మాయిల తప్పా? లేక అబ్బాయిల తప్పా? తెలుసుకోవాలి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే కమిటీ ద్వారా సమగ్ర విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి' అని అన్నారు.

# పీసా చట్టం.. ఆదివాసీల నిర్ణయాధికారానికి రక్షణ కవచం: మంత్రి సీతక్క

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. గ్రామసభలను బలోపేతం చేసి గిరిజన హక్కులను కాపాడాలన్నారు. ఈరోజు(బుధవారం) రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభించి... ప్రసంగించారు. పీసా చట్టంపై అధికారులు, ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన అవసరమని తెలిపారు. పీసా కేవలం చట్టం కాదని.. ఆదివాసీల స్వయం నిర్ణయాధికారానికి రక్షణ కవచమని వెల్లడించారు.

### పేద వారి కోసం పనిచేయడమే ప్రజాసేవ..

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని.. గ్రామసభలే ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలని మంత్రి తెలిపారు. సహజ వనరులపై గ్రామసభల నిర్ణయాధికారాన్ని పీసా చట్టం కల్పించిందన్నారు. చట్టం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి కార్పొరేట్ల చేతుల్లోకి సహజ వనరులు వెళ్లకూడదన్నారు. పీసా చట్ట స్ఫూర్తిని అర్థం చేసుకుని అమలు చేసినప్పుడే ఆదివాసీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సర్పంచులు గ్రామాభివృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి గ్రామసభల బలోపేతంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. గిరిజన హక్కుల పరిరక్షణ తనకు ప్రత్యేక బాధ్యతగా చెప్పుకొచ్చారు. ఉన్నవారి కోసం కాదు.. లేని వారి కోసం పనిచేయడమే ప్రజాసేవ అని అన్నారు.

### పీసా అమలు పుస్తకాలకే పరిమితం కాకూడదు..

గిరిజన ప్రాంతాల్లో ఇంకా ప్రాథమిక సదుపాయాల కొరత ఉందని సీతక్క వెల్లడించారు. గుట్టలు కరిగిపోతున్నాయని.. సహజ వనరులు క్షీణిస్తున్నాయన్నారు. గ్రామ పంచాయతీలు, గ్రామసభలను మరింత బలోపేతం చేయాలన్నారు. పీసా అమలులోని సవాళ్లకు వర్క్‌షాప్ చర్చలు పరిష్కార మార్గాలు చూపాలని తెలిపారు. 'సర్పంచ్ సంవాద్' ద్వారా 4,500 మంది సర్పంచులు ఒకే వేదికపైకి వచ్చారన్నారు. సాంకేతికతతో గ్రామీణ పాలనను మరింత సమర్థవంతం చేస్తున్నామని తెలిపారు. పీసా అమలు పుస్తకాలకే పరిమితం కాకూడదని.. గ్రామస్థాయిలో ఫలితాలు కనిపించాలన్నారు. ఆదివాసీల స్వపరిపాలన స్ఫూర్తిని కార్యరూపంలోకి తీసుకురావాలని తెలిపారు. పీసా చట్టం అమలుకు గ్రామసభల నిర్ణయాలకు గౌరవం కల్పించాలన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణకు పీసా చట్టం కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# పెరుగుతున్న ధరలతో మధ్యతరగతి అధోగతి

ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి

14 రకాల నిత్యావసరాలు అందచేయాలి

సివిల్ సప్లై కార్యాలయం ఎదుట ఐద్వా ధర్నా

హైదరాబాద్,



:పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర సరుకులను అందించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయం ఎదుట ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఆర్. అరుణజ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లు లక్ష్మి మాట్లాడుతూ, 2014 ఎన్నికల సమయంలో బీజేపీ అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ధరల పెరుగుదలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు, పాఠశాల ఫీజులు నిరంతరం పెరుగుతున్నాయని, దీంతో సామాన్య ప్రజల జీవనం మరింత భారంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదల కారణంగా కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1 కోటి 5 లక్షల 42 వేల 188 బీపీఎల్ రేషన్ కార్డులు ఉన్నాయని, వాటి పరిధిలో 3 కోట్ల 39 లక్షల 96 వేల 239 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి వ్యక్తికి ఆరు కిలోల బియ్యం మాత్రమే అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆహార భద్రతను బలోపేతం చేయాలంటే బియ్యంతో పాటు పప్పులు, వంటనూనెలు, మొక్కజొన్నలు, చక్కెర, కారం, పసుపు, జీలకర్ర, పామాయిల్, కొబ్బరి నూనె, ఆవాలు, జొన్నలు, పల్లీలు, సబ్బులు వంటి మొత్తం 14 రకాల నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల అనేక కుటుంబాలు పోషకాహారాన్ని తీసుకోలేకపోతున్నాయని, ముఖ్యంగా మహిళల్లో రక్తహీనత సమస్య అధికమవుతోందని మల్లు లక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. సరైన పోషకాహారం అందక చిన్నారులు కూడా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆహార భద్రతా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేసేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఐద్వా డిమాండ్ చేసింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఆశలత, కె. నాగలక్ష్మి, పి. శశికళ, వై. వరలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బట్టుపల్లి అనూరాధతో పాటు పాల్గొన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్‌లో అభివృద్ధి శూన్యం

పేదల ఆశలు నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం,

గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదవాడి ఆశలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పలు అభివృద్ధి



పనులను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ , డైట్ ఛార్జీల పెంపు వంటి నిర్ణయాలతో ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదవాడి ఆత్మగౌరవం కోసం రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అందులో కేవలం అశ్వారావుపేట నియోజకవర్గానికే నాలుగు వేల ఇళ్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. చివరి పేదవాడి వరకూ లబ్ధి చేకూరుస్తామని చెప్తూ, భూమి లేని పేద ఆడబిడ్డల కోసం ఐదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. నాడు కేవలం పింక్ కలర్ పార్టీ వారికి మాత్రమే అందిన లబ్ధి, నేడు ప్రతి పేదవాడికి చేరుతోందని విమర్శించారు. విద్యా వ్యవస్థలో మార్పుల గురించి ప్రస్తావిస్తూ అశ్వారావుపేటలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడ కులమతాలకు, పేద ధనిక తారతమ్యం లేకుండా సుమారు 2300 మంది విద్యార్థులు చదువుకుంటారని చెప్పారు. దీనితో పాటు త్వరలోనే ఇక్కడ అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్‌ను కూడా తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అశ్వారావుపేటకు వంద పడకల ఆసుపత్రిని, నర్సింగ్ కాలేజీని మంజూరు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. స్థానికంగా కొమురం భీమ్ అర్బన్ పార్క్ ప్రారంభం, పూసుకుంట కొండ రెడ్ల కోసం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ పేదవాడి ప్రభుత్వమని, భవిష్యత్తులో ప్రజలందరి ఆకాంక్షలను నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు , పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమంగా యోగాంధ్ర..

స్వర్ణాంధ్ర, ఆరోగ్యాంధ్ర దిశగా ముందడుగు వేద్దాం

ప్రతిఒక్కరూ జీవనశైలిలో యోగాను భాగం చేసుకోవాలి

పండగలా ఊరూవాడా యోగా శిక్షణ కార్యక్రమాలు

జిల్లాలో అందుబాటులో 10 వేల మంది ట్రైనర్లు

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,

యోగాంధ్ర-2026లో భాగంగా ప్రజా ఉద్యమంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. స్వర్ణాంధ్ర, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామని, ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. విజయవాడ అర్బన్ పరిధిలో బీఆర్‌టీఎస్ రోడ్డులో మంగళవారం ఉదయం యోగా అభ్యసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. వివిధ శాఖల అధికారులు, ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి, గౌరవ ముఖ్యమంత్రి దిశానిర్దేశర, స్ఫూర్తిపథంతో జిల్లాలో ఊరూవాడా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బీఆర్‌టీఎస్ రోడ్డు, బెరం పార్కు తదితర ప్రాంతాలతో పాటు ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, ఆలయాలు, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు ఇలా ప్రతిచోటా యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరినీ ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర, ఆరోగ్యాంధ్ర నిర్మాణం లక్ష్యంగా రాష్ట్రమంతటా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఆయుష్, వైద్య ఆరోగ్యం, పురపాలక, రెవెన్యూ, పంచాయతీరాజ్, యువజన సంక్షేమం, విద్య ఇలా వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయని.. వీటిలో సమాజంలోని ప్రతిఒక్కరినీ భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో రోజుకో థీమ్‌తో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే పోలీస్ థీమ్ యోగా జరిగిందని తెలిపారు. జిల్లాలో దాదాపు పదివేల మంది యోగా ట్రైనర్లు ఉన్నారని.. వీరి శిక్షణ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోజూ 45 నిమిషాలు యోగాను అభ్యసిస్తే జీవనశైలి వ్యాధుల నుంచి దూరంగా ఉండొచ్చని.. 60 నుండి 70 శాతం వరకు ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. ప్రతి కుటుంబంలో అందరూ యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగాభ్యాసం ద్వారా ఒత్తిడి తగ్గడంతో పాటు ఏకాగ్రత, శక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈకార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్నప్రియదర్శిని, యువజన సంక్షేమ అధికారి డా. కొల్లేటి రమేష్, డీఎంహెచ్‌వో డా. జె.ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో విషాద ఘటన

గోదావరిలోకి దిగి ముగ్గురు గల్లంతు

హైదరాబాద్‌కు చెందిన

అన్నదమ్ములుగా గుర్తింపు

నిర్మల్,

బాసరలో మంగళవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి వెళ్లిన ముగ్గురు భక్తులు ప్రమాదవశాత్తూ గోదావరి నదిలో గల్లంతయ్యారు. హైదరాబాద్‌లోని కాచిగూడ చప్పల్ బజార్‌కు చెందిన ఓ కుటుంబం.. అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి వెళ్లారు. అయితే, దర్శనానికి ముందు పుణ్యస్నానాలు ఆచరించేందుకు కుటుంబ సభ్యులు గోదావరి నదిలోకి దిగారు. లోతును సరిగ్గా అంచనా వేయలేకపోవడంతో బాధిత కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. కాగా, గల్లంతైన చంద్రశేఖర్ (38), రామచందర్ (36), మల్లేశ్ కుమార్ (31) అన్నదమ్ములుగా తెలుస్తోంది. ఈ ప్రమాదాన్ని గమనించిన గజ ఈతగాళ్లు.. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అన్నదమ్ములు ముగ్గురు నీటిలో మునిగిపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారిని సురక్షితంగా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. మరోవైపు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి బయలుదేరారు.

## డిజిలైటేజషన్, ఎఐలదే కీలక భూమిక

విద్యార్థులను సవాళ్లకు సన్నద్ధం చేయాలి

టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ సాగాలి

విక్రమ సింహపురి స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల నజీర్ పిలుపు

నెల్లూరు,

ప్రస్తుత కాలంలో డిజిటల్ పరివర్తన, కృత్రిమ మేధస్సు ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. ఉన్నత విద్యాసంస్థలు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలంటే డిజిటల్ విద్యను విస్తృతంగా వినియోగించాలని తెలిపారు. మంగళవారం నెల్లూరు జిల్లాలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవ సభకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విశ్వవిద్యాలయం గత పదిహేడేళ్లుగా నాణ్యమైన విద్య, పరిశోధన, సామాజిక సేవల ద్వారా విశేష ప్రగతి సాధించిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయం ఇటీవల నాక్ నుంచి 3.23 సీజీపీఏతో 'ఎ' గ్రేడ్ సాధించడం గర్వకారణమని ప్రశంసించారు. ఈ విజయంతో జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థానాలను సాధించే సామర్థ్యం విశ్వవిద్యాలయానికి ఉందని తెలిపారు. ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ కింద రూ.20 కోట్ల నిధులు మంజూరయ్యాయని ప్రస్తావించారు. డీప్ ఓషన్ మిషన్ కార్యక్రమం కింద మెరైన్ బయాలజీ విభాగానికి రూ.4.12 కోట్ల గ్రాంట్ లభించడం విశ్వవిద్యాలయ అభివృద్ధికి కొత్త అవకాశాలను కల్పించిందని వివరించారు. ఈ నిధుల ద్వారా పరిశోధన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విద్య, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి మరింత ఊతమిస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయం చేపడుతున్న జాతీయ సేవా పథకం కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, కాలేజ్– టు – విలేజ్, ల్యాబ్ – టు – ల్యాండ్ వంటి కార్యక్రమాలను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. విద్యార్థులు తమ వృత్తి జీవితంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. కరుణ, నిజాయితీ, వినయం, పరస్పర గౌరవం వంటి విలువలను జీవితాంతం పాటించాలని సూచించారు. ఏపీజే అబ్దుల్ కలాం సందేశాన్ని గుర్తుచేస్తూ ప్రపంచానికి మీ అత్యుత్తమ కృషిని అందించాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. అప్పుడు ప్రపంచం కూడా మీకు అత్యుత్తమ అవకాశాలు, గుర్తింపు, విజయాలను తిరిగి అందిస్తోందని తెలిపారు. యువత పెద్ద కలలు కనాలని, పట్టుదలతో కృషి చేస్తే ఏ లక్ష్యమైనా సాధించగలరని చెప్పుకొచ్చారు. విద్యే సమాజ మార్పునకు అత్యంత



శక్తివంతమైన ఆయుధమని ఉద్ఘాటించారు. విద్యా రంగం, పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించే వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సదస్సులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. తమ జ్ఞానం, నైపుణ్యాలను సమాజ శ్రేయస్సు కోసం వినియోగించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు.

## సింగరేణిని కాపాడాల్సింది ప్రభుత్వమే

ప్రభుత్వమే దోచుకుంటూ పోతే ఎలా

బొగ్గు నిల్వలను మంత్రి శ్రీధర్ బాబు చూపించాలి

బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్

హైదరాబాద్,

సింగరేణి సంస్థ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ మండిపడ్డారు. సింగరేణి సంస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కానీ ఆ సంస్థను ప్రభుత్వమే దోచుకుంటుందని విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. జూన్ 5వ తేదీన 26 లక్షల 28 వేల మెట్రిక్ టన్నులు బొగ్గు ఉందని సింగరేణి అధికారులు



వెల్లడించారని ఆయన వివరించారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11.00 గంటలకు ఆ బొగ్గు నిల్వలను చూపించాలని మంత్రి శ్రీధర్ బాబును.. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. 3 లక్షలకు పైగా బొగ్గు నిల్వ ఉందన్నారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాను, మంత్రి శ్రీధర్ బాబు.. ఇద్దరమే అక్కడికి వెళ్తామన్నారు. బొగ్గు నిల్వ లేకపోతే తప్పు చేశామని ప్రభుత్వం ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా సింగరేణి విషయంలో జోక్యం చేసుకోలేదని గుర్తు చేశారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సింగరేణిలో ఆయన వేలు పెట్టారని స్పష్టం చేశారు. రెండు, మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వలేని పరిస్థితి సింగరేణిలో నెలకొందన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు మాట్లాడలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణిలో 26 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గుపై సీబీసీఐడీతో విచారణ జరిపేలా ఆదేశించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. రూ.4 వేల కోట్ల ఓవర్ డ్రాఫ్ట్ ఎందుకు తీసుకున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. దీనిపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డితోపాటు బండి సంజయ్ కూడా బాధ్యత వహించాల్సి ఉందన్నారు. గతంలో సింగరేణిలో 20 వేల ఉద్యోగాలు ఉండే.. కేసీఆర్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత కారుణ్య నియామకాలు కింద 16 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. దీంతో ఆ సంస్థలోని 36 వేల మంది ఉద్యోగులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. బొగ్గు లేకుండా ఎందుకు ఆదాయపు పన్ను కట్టారో చెప్పాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

## స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు మంత్రి పరామర్శ

విశాఖపట్నం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనలో గాయపడిన వారిని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ పరామర్శించారు. మంగళవారం)ఉదయం శీలానగర్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో క్షతగాత్రులను మంత్రి పరామర్శించి.. వారి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘటన దురదృష్టకరమైనదన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిలో ముగ్గురు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని పరామర్శించానని.. మెరుగైన వైద్య చికిత్స అందుతోందని తెలిపారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# యువత మనసు గెలిచిన 'సిజెపి'

జూన్ 6న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన భారీ యువజన సమీకరణం సమకాలీన భారత రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా నిలిచింది. ఆన్‌లైన్ వ్యంగ్య వేదికగా ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) అతి తక్కువ సమయంలోనే వేలాదిమంది యువతను వీధుల్లోకి తీసుకురాగల శక్తివంతమైన ఉద్యమంగా రూపాంతరం చెందడం విశేషం. ఈ నిరసన కేవలం పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలపై ఆగ్రహాన్ని మాత్రమే ప్రతిబింబించలేదు. నిరుద్యోగం, నిలకడలేని వేతనాలు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, తగ్గుతున్న అవకాశాలు, ప్రజా సంస్థలపై క్షీణిస్తున్న విశ్వాసం వంటి అనేక సమస్యలతో యువతలో పేరుకుపోతున్న అసంతృప్తిని ఇది బహిర్గతం చేసింది. నిరసన స్థలం నుంచి వచ్చిన నివేదికలు ఒక స్పష్టమైన సామాజిక చిత్రాన్ని చూపించాయి. జరుగుతున్న పరీక్షల అవకతవకలతో నష్టపోయిన విద్యార్థులు, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ పట్టభద్రులు, అధిక పనిభారంతో ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు, కోచింగ్ సెంటర్ల ఖర్చులతో భారమవుతున్న తల్లిదండ్రులు, భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్న చిన్న పట్టణాల యువత అందరూ ఒకే వేదికపై కనిపించారు. వారి ఆందోళనలు కేవలం నీట్ వివాదం వరకే పరిమితం కాలేదు. జంతర్‌మంతర్ వద్ద కనిపించిన దృశ్యం, రాజకీయ రూపాన్ని సంతరించుకుంటున్న ఒక విస్తృత సామాజిక సంక్షోభానికి సంకేతంగా మారింది. ఈ నిరసన ప్రాముఖ్యత దాని పరిమాణంలో మాత్రమే లేదు. అది ప్రతిబింబించిన సామాజిక మనోభావంలో ఉంది. ఎన్నో సంవత్సరాలుగా భారత యువతకు విద్య, కష్టపడి పని చేయడం, పోటీ పరీక్షల్లో విజయం సాధించడం ద్వారా సామాజికంగా ఎదగవచ్చని చేసి చూపించారు. కానీ నేడు లక్షలాది మంది యువత ఖరీదైన కోచింగ్ కేంద్రాలు, పదేపదే వాయిదా పడుతున్న నియామక ప్రక్రియలు, పశ్నాపత్రాల లీకేజీలు, అనిశ్చిత ఉద్యోగాలు, తగ్గుతున్న వాస్తవ ఆదాయాల చక్రంలో చిక్కుకుపోయారు. పట్టభద్రులు కూడా తమ అర్హతలకు తగిన స్థిరమైన ఉద్యోగాలను సంపాదించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో యువతలో మౌనంగా పెరుగుతున్న అసంతృప్తిని ప్రధాన రాజకీయ పార్టీలు గుర్తించకముందే సిజెపి గుర్తించగలిగింది. అదే దాని విజయానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. యువత మనసులోని ఆవేదనకు, నిరాశకు, భవిష్యత్తుపై ఉన్న అనిశ్చితికి సిజెపి ఒక వేదికగా మారగలిగింది. అందుకే ఒక వ్యంగ్య మీమ్‌గా మొదలైన ఈ వేదిక, కొద్ది కాలంలోనే దేశ యువత భావోద్వేగాలకు ప్రతినిధిగా నిలిచిందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ఉద్యమం అత్యంత వేగంగా విస్తరించడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనది, భారత యువతలో అసంతృప్తి ఇప్పటికే పరాకాష్టకు చేరుకున్న సమయంలో ఈ ఉద్యమం ఆవిర్భవించడం. నీట్ పరీక్ష అవకతవకలు వంటి సంఘటనలు కేవలం తక్షణ ప్రేరకాలుగా మాత్రమే పనిచేశాయి. అసలు ఆగ్రహం మాత్రం ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోతోంది. ఆర్థిక అస్థిరత, ఉద్యోగ భద్రత లేకపోవడం, ఉద్యమం విజయానికి మరో ప్రధాన కారణం యువత అర్థం చేసుకునే భాషలో మాట్లాడగలగడం. సంప్రదాయ రాజకీయ ప్రసంగాలు తరచుగా యువతకు దూరంగా, ముందే సిద్ధం చేసిన మాటల్లా అనిపిస్తుంటాయి. అయితే సిజెపి వ్యంగ్యం, హాస్యం, మీమ్స్, స్వీయ వ్యంగ్య చిహ్నాలను ఉపయోగించి డిజిటల్ సంస్కృతిలో పెరిగిన యువతతో భావోద్వేగపరమైన అనుబంధాన్ని ఏర్పరచుకుంది. 'కాక్రోచ్' అనే రూపకాన్ని ఈ ఉద్యమం తన బలంగా మలుచుకుంది. సాధారణ ప్రజలను వ్యవస్థలో అణగారిపోయినవారిగా లేదా నిర్లక్ష్యానికి గురైనవారిగా అవహేళన చేస్తూ ఉపయోగించే ఈ పదాన్ని, ఉద్యమం ఒక గుర్తింపుగా మార్చింది. ఫలితంగా తమను ఎవరూ పట్టించుకోవడం లేదని భావించిన యువతలో ఐక్యత భావన పెరిగింది. సిజెపి ఉద్యమం సంప్రదాయ రాజకీయ సిద్ధాంతాల గీతలను దాటగలిగింది. ఇందులో పాల్గొన్న వారిలో చాలామంది రాజకీయ పార్టీల కార్యకర్తలు లేదా అనుభవజ్ఞులైన ఉద్యమకారులు కాదు. వారు సాధారణ విద్యార్థులు, ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువకులు, మధ్యతరగతి కుటుంబాల సభ్యులు. ఇప్పటికే ఉన్న రాజకీయ పార్టీలతో తమను అనుసంధానించుకోని వారే ఎక్కువ. అందువల్ల ఈ నిరసన ఒక ప్రభుత్వానికి వ్యతిరేకమైన ఉద్యమంగా కాకుండా, రాజకీయ ప్రాతినిధ్య వ్యవస్థపైనే పెరుగుతున్న అసంతృప్తికి ప్రతీకగా నిలిచింది. బొద్దింకల సమర భేరి జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసనలో వినిపించిన అనుభవాలు ఈ పరిస్థితిని స్పష్టంగా ప్రతిబింబించాయి. కొంతమంది విద్యార్థులు కోచింగ్ ఫీజులకోసం తమ తల్లిదండ్రులు అప్పులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు యువ పట్టభద్రులు సంవత్సరాల తరబడి పరీక్షల కోసం సిద్ధమవుతున్నప్పటికీ, ఆ పరీక్షలు వాయిదాపడటం, రద్దు కావడం లేదా అవకతవకలతో వివాదాస్పదంగా మారడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఇంకొందరు ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసరాల ఖర్చులు పెరుగుతున్నప్పటికీ, వేతనాలు మాత్రం స్థిరంగా ఉండిపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటివరకు విడివిడిగా ఉన్న అనేక సమస్యలు, బాధలు, నిరాశలు జంతర్‌మంతర్ నిరసన ద్వారా ఒకే వేదికపైకి వచ్చాయి. నిరుద్యోగం, పరీక్షల అవకతవకలు, పెరుగుతున్న జీవన వ్యయం, అవకాశాల కొరత వంటి అనేక అంశాలు ఒకదానితో ఒకటి కలిసిపోయి విస్తృత యువజన అసంతృప్తికి రూపం ఇచ్చాయి. అందుకే సిజెపి ఉద్యమం కేవలం ఒక ఆన్‌లైన్ మీమ్ లేదా వ్యంగ్య వేదికగా కాకుండా, భారత యువతలో పేరుకుపోయిన ఆవేదనకు రాజకీయ వ్యక్తీకరణగా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరిన్ని కనుగొనండి రాజకీయ విశ్లేషణ అంతర్జాతీయ వార్తలు ఆన్‌లైన్ వార్తలు సిజెపి ఉద్యమం వేగంగా విస్తరించడానికి కారణాలను అర్థం చేసుకోవాలంటే, భారత యువతను వెంటాడుతున్న ఆర్థిక ఆందోళనలను పరిశీలించాల్సిందే. ప్రపంచంలో అత్యధిక యువ జనాభా కలిగిన దేశాల్లో భారత్ ఒకటి. దీనిని తరచూ 'జనాభా ప్రయోజనం' (డెమోగ్రాఫిక్ అడ్వాంటేజ్)గా అభివర్ణిస్తారు. అయితే యువతకు తగిన ఉపాధి అవకాశాలు లభించినప్పుడే ఆ ప్రయోజనం వాస్తవ రూపం దాలుస్తుంది. ప్రస్తుతం లక్షలాది మంది చదువుకున్న యువకులు, సంవత్సరాలపాటు విద్య కోసం కష్టపడి పెట్టుబడులు పెట్టినప్పటికీ, నిరుద్యోగం లేదా అల్ప ఉపాధి సమస్యలతో సతమతమవుతున్నారు. సమస్య కేవలం ఉద్యోగాలు లేకపోవడమే కాదు. ఉద్యోగాలు ఉన్నవారిలో కూడా చాలామంది తక్కువ వేతనాలు, కాంట్రాక్ట్ ఆధారిత నియామకాలు, అస్థిర ఉద్యోగ భద్రత, అనుకూలం కాని పని పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువత ఆశలు, వాస్తవ పరిస్థితుల మధ్య అంతరం గణనీయంగా పెరిగిపోయింది. నేటి యువత ఉద్యోగ రంగంలో అడుగుపెడుతున్నప్పుడు, తమ తల్లిదండ్రులు తమ కోసం ఊహించిన స్థిరమైన భవిష్యత్తు కంటే మరింత అనిశ్చితితో కూడిన పరిస్థితిని వారసత్వంగా పొందుతున్నామనే భావనలో ఉంది. మరిన్ని కనుగొనండి వీడియో వార్తలు ఆధ్యాత్మిక కంటెంట్ వార్తల సేవ ఈ నేపథ్యంలోనే సిజెపి ఉద్యమం కేవలం పరీక్షల అవకతవకలపై కేంద్రీకృతమైన వేదికగా కాకుండా, విస్తృత ఆర్థిక అసంతృప్తికి ప్రతినిధిగా మారింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కనిపించిన జనసందోహం ఈ మార్పును స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రశ్నాపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విద్యార్థుల పక్కనే ఉద్యోగాల కోసం పోరాడుతున్న ఎంబిఎ పట్టభద్రులు, పెరుగుతున్న ధరలపై ఆందోళన చెందుతున్న ఉద్యోగులు, తమ పిల్లల భవిష్యత్తుపై భయపడుతున్న తల్లిదండ్రులు కనిపించారు. ఈ కోణంలో చూస్తే, జంతర్‌మంతర్ నిరసన గత దశాబ్దంలో ప్రపంచంలోని పలు దేశాల్లో వెలుగుచూసిన యువజన ఉద్యమాలను గుర్తు చేస్తుంది. ఇలాంటి ఉద్యమాలు కఠిన రాజకీయ సిద్ధాంతాల చుట్టూ కాకుండా, ఆర్థిక అసురక్షిత భావం, అనిశ్చిత జీవన పరిస్థితులు, అవకాశాల కొరత, వ్యవస్థలపై పెరుగుతున్న నిరాశ వంటి అంశాల చుట్టూ రూపుదిద్దుకున్నాయి. భారత యువతలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోందని ఈ నిరసన స్పష్టం చేసింది.

# ఉద్యాన పంటల్లో వాతావరణ ఒత్తిళ్లు అధిగమించే ప్రత్యామ్నాయ పంట యాజమాన్య పద్ధతులపై ప్రత్యేక బులిటెన్.

### .... విడుదల చేసిన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజిరెడ్డి

### ... హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి





ఆధునిక సాంకేతిక సలహాలు, సూచనలు ఉద్యాన రైతులకు సకాలంలో అందించడంలో తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ముందుందని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి అన్నారు. 2026 లో ఎల్ ని నో నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో 2026-27 సంవత్సరానికి గాను ఉద్యాన పంటల్లో ప్రత్యామ్నాయ పంట యాజమాన్య పద్ధతులపై 48 పేజీల ప్రత్యేక బులిటెన్ విడుదల చేసింది శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం. ఈ బులిటెన్ విడుదల చేసిన అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యం, ఎంప్లాయిబిలిటీ పెరిగేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమలకు చాలా భవిష్యత్తు ఉందని, దేశంలో ఇప్పటికీ 1,50,000 స్టార్టప్స్ ఉన్నాయని, భారతదేశం మూడో స్థానంలో ఉందని తెలిపారు. విద్యార్థులలో గ్లోబల్ కాంపిటీటివ్నెస్ పెరిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

### డాక్టర్ డి. రాజి రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు ఋతు పవనాలు కీలకమని, సరైన సమయంలో, సమ పాళ్లలో, సరైన మోతాదులో వర్షాలు ఉంటేనే ఖరీఫ్ లో దిగుబడులు బాగుంటాయని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి అన్నారు. పంటల సాగులో ఋతుపవనాలు ఆలస్యం కావడం, వర్షాలకు మధ్య చాలా వ్యవధి ఉండటం నష్టం కలిగిస్తుందని చెప్పారు. 2026 లో ఎల్లీనో ఉండనుందని, భారత వాతావరణ కేంద్రం ఇప్పటికే అంచనా వేసిందని, లాంగ్ పీరియడ్ యావరేజ్ ప్రకారం సాధారణ వర్షపాతం లో ఈ సంవత్సరం దేశంలో 90% ఉంటుంది అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సమపాళ్లలో వర్షపాతం ఉండే అవకాశాలు కనిపించడం లేదని డాక్టర్ రాజి రెడ్డి అన్నారు. మధ్య తెలంగాణ జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువగా, అలాగే దక్షిణ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సాధారణం కంటే తక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని డాక్టర్ రాజి రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎల్ నినో ప్రభావం పంటలపై తగ్గించేందుకు రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విడుదల చేసిన బులిటన్లో కూరగాయలు, పండ్ల తోటలు, పూల పంటలతో పాటు ఔషధ, సుగంధ ద్రవ్య పంటలు అలాగే ప్లాంటేషన్ పంటలపై ప్రత్యామ్నాయ ప్రణాళికలు, యాజమాన్య పద్ధతులు పొందుపర్చినట్టు వైస్ ఛాన్సలర్ తెలిపారు.

### ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక:వైస్ ఛాన్సలర్

# మోదీ 4399 రోజుల చారిత్రాత్మక పాలనకు గుర్తుగా. రామాలయంలో ప్రత్యేక పూజలు.



దేశప్రధానమంత్రినరేంద్రమోదీవరుసగా4399రోజులపాటుదేశానికినాయకత్వంవహిస్తూభారతరాజకీయచరిత్రలోఅత్యంతసుదీర్ఘకాలంనిరంతరాయంగాసేవలందించినఎన్నికైనప్రధానమంత్రిగాచారిత్రాత్మకమైలురాయిని అధిగమించినసందర్భంగాభద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలునిర్వహించారు.దేశఅభివృద్ధి,ప్రజా సంక్షేమం,ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠ మరింత పెరగాలని ఆకాంక్షిస్తూనాయకులుస్వామివారిని దర్శించుకొనిఆశీర్వాదాలుతీసుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ టూరిజం హోటల్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి.ప్రభాకర్ రెడ్డి,మాట్లాడుతూస్వాతంత్ర్యానంతర భారత రాజకీయ చరిత్రలో నరేంద్ర మోదీపాలనఒకసువర్ణఅధ్యాయంగా నిలిచిందన్నారురెండువేలపద్నాలుగు లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సబ్కా సాథ్,సబ్కా వికాస్, సబ్కావిశ్వాస్,లక్ష్యంతోదేశాన్నిఅభివృద్ధిపథంలోనడిపిస్తున్నారని ఎర్కొన్నారు.మోదీ ప్రభుత్వ హయాంలో దేశవ్యాప్తంగా ఎనభై కోట్ల మందికి పైగా ప్రజలకు ఉచితఆహారధాన్యాల పంపిణీ,నాలుగు కోట్లకు పైగా పక్కా ఇళ్ల నిర్మాణం,పదిహేను కోట్లకు పైగా ఇంటింటికీ తాగునీటి కనెక్షన్లు,పది కోట్లకు పైగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, యాభై ఐదు కోట్లకు పైగా జనధన్ బ్యాంకు ఖాతాలు,పదకొండు కోట్లకు పైగామరుగుదొడ్లనిర్మాణం,పద్నాలుగు కోట్లకు పైగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యకార్డులు,పదకొండుకోట్లమంది రైతులకు పీఎం కిసాన్ ద్వారా ఆర్థిక సహాయంఅందించడంవంటికార్యక్రమాలు సామాన్య ప్రజల జీవితాల్లో విప్లవాత్మకమార్పులుతీసుకువచ్చాయని తెలిపారు.అలాగే భారతదేశం ప్రపంచంలో ఐదో వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం,డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచానికి ఆదర్శంగా నిలవడం,జీ-ఇరవై అధ్యక్షతను విజయవంతంగా నిర్వహించడం, చంద్రయాన్-మూడు విజయంతో చంద్రుడిదక్షిణధృవంపైఅడుగుపెట్టిన తొలి దేశంగా నిలవడం,రికార్డు స్థాయిలో జాతీయ రహదారులు, రైల్వేలు,ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించడం మోదీనాయకత్వసామర్థ్యానికినిదర్శనాలని పేర్కొన్నారు.అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం,జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ మూడు వందల డెభైరద్దు,మహిళలకుముప్పైమూడు శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం, గిరిజనమహిళశ్రీమతిద్రౌపదిముర్ము,ని రాష్ట్రపతిగా ఎన్నుకోవడం,గిరిజన సంక్షేమానికిఅత్యధికప్రాధాన్యంకల్పించడం వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు మోదీ నాయకత్వంలో అమలయ్యాయని తెలిపారు.ప్రపంచ దేశాల మధ్య భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచుతూ,రెండు వేలనలభై ఏడు నాటికి "వికసిత భారత్" లక్ష్య సాధనదిశగామోదీకృషిచేస్తున్నారని, ఆయనకుభగవంతుడుఆయురారోగ్యాలుప్రసాదించిమరింతకాలదేశానికి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుకుంటూప్రత్యేకపూజలునిర్వహించినట్లుతెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా.ధర్మా,ఎస్టీ మోర్చా రాష్ట్రప్రధానకార్యదర్శికుంజా.సంతోష్,బీజేపీ సీనియర్ నాయకులు కురిచేటి.రామచంద్రమూర్తి,జిల్లా కౌన్సిల్.సభ్యులనిడదవోలు.నాగబాబు,జిల్లా సీనియర్ నాయకులు ములిశెట్టి.రాంమోహన్ రావు,బోడ. సత్యనారాయణ,చెల్లుబోయిన. వెంకన్న,ముత్యాల.చంద్రశేఖర్,పీసీ.కేశవ్,దేవరపల్లి.వెంకటేశ్వర్లు, అల్లాడి.వెంకట సుబ్బయ్య,జీవా, తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ అధికారులపై దౌర్జన్యం సారి కాదు

### ఎమ్మెల్యే మనుషులం అంటూ అక్రమాలు

### అక్రమ మట్టితరలింపు నిలుపుదల చేయాలి

### అధికారుల పై దౌర్జన్యానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి



కారేపల్లి:మండలంలో అధికార పార్టీ ముసుగులో ఎమ్మెల్యే అనుచరులమంటూ అక్రమ మట్టి తోలకం దందా చేయడమే కాకుండా అడ్డు చెప్పిన అధికారులపై దౌర్జన్యానికి పాల్పడటం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే నరేంద్ర తీవ్రంగా ఖండించారు బుధవారం వారు మాట్లాడుతూ గోడం నిర్మాణం పేరుతోపకృతి ఓనర్లను దెబ్బతీసే పద్ధతిలో ఒకవైపు గుట్టకిందగుంపు గంగాదేవి గుట్ట మట్టిని మరోవైపు కొత్తతండా పంచాయతీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తోలకం దందాల కి పాల్పడుతున్న తీరు అధికార పార్టీ అండదండలతో, ఎమ్మెల్యే అనుచరులమంటూ అడ్డు చెప్పిన అధికారుల పై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారి ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయిందని మంగళవారం మండల పరిధిలో కొత్తతండా గ్రామం అక్రమ మట్టి తోలకం పై విచారణకు వెళ్ళిన సింగరేణి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ),జిపిఓ ఇతర అధికారులపై దౌర్జన్యానికి పాల్పడి,కారు తాళాలు లాక్కొని అధికారులను నిర్బంధించిన తీరు అక్రమ దారుల ఆగడాల పెట్టెపోతున్నా పోతున్నాయి అనడానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు సంబంధిత విషయంపై సమాచారం తెలిసిన పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి దౌర్జన్యానికి పాల్పడిన వారి నుండి కారు తాళం ఇప్పించి వెనుతిరిగి వచ్చారు తప్ప దౌర్జన్యాన్ని పాల్పడిన వ్యక్తులను, అక్రమ మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టర్లను గాని స్టేషన్ తీసుకురాలేదు అంటే అక్రమాల వెనకాల అధికార పార్టీ అండదంటలు ఉన్నాయా అని వారు ప్రశ్నించారు,తక్షణం మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి రవాణా దందా ను నిలుపుదల చేయుటకు జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వారు తెలిపారు లేనియెడల అక్రమ మట్టి దందా నిలుపుదలపై పర్యావరణం పకృతిని కాపాడుకొనుటకు మండల వ్యాప్తంగా ప్రజలని సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు కొత్త తండాలో రెవిన్యూ అధికారులపై దౌర్జన్యం పాల్పడ్డ వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలపై చర్యలే కాదు అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే అనుచరులశీ అని చెప్పుకునే వారి కైనా ఒకే నాయం ఒకే చర్య ఉంటుందని అని పోలీస్ శాఖ నిరూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు కార్యక్రమంలో మండల నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, వద్దే అజయ్ బాబు, బానోత్ బన్సీలాల్, కేసగాని ఉపేందర్, అజ్మీర శోభన్, సీతారాములు, రామ్మూర్తి, సైదులు, పాల్గొన్నారు

# ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన టీజీఐఐసీ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్

### ముఖ్య అతిథిగా హాజరై స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, హాజరైన ఎం.డి శశాంక

తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (౦+××జ) ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలు (రాజూశీతీం వీవవ్ 2026) హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా సంబరాలకు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, నిరంతరం విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులకు ఈ క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని చెప్పారు. క్రీడల ప్రధాన ఉద్దేశం కేవలం గెలవడం మాత్రమే కాదని, అందరూ కలిసికట్టుగా పాల్గొనడమే అసలైన విజయమని ఆమె పేర్కొన్నారు.ఉద్యోగుల మధ్య ఐక్యత పెంచడానికి, స్నేహభావం చాటడానికిఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందించడానికి ఈ పోటీలు తోడ్పడతాయని వివరించారు.క్రీడాకారులందరూ జట్టు స్ఫూర్తితో ఆడాలని సూచించారు.ఈ క్రీడా వేడుకల్లో భాగంగా సంస్థకు చెందిన పురుష, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం తో స్టేడియం లో సందడి వాతావరణం నెలకొంది. రెండు రోజుల పాటు సాగే ఈ మీట్‌లో అథ్లెటిక్స్, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్ మరియు లెమన్ స్పూన్ , స్విమ్మింగ్ వంటి పలు రకాల పోటీలలో పాటు చెస్ , క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్ నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామసభల్లో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు






పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 10

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో బుధవారం నిర్వహించిన గ్రామసభల్లో ప్రత్యేక రోడ్డు భద్రతా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో రవాణా శాఖ, జాతీయ రహదారుల సంస్థ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.గ్రామాల వారీగా రోడ్డు భద్రతా పరిస్థితులను ప్రతిబింబించే ప్రత్యేక ప్రజెంటేషన్లు నిర్వహించి డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. హెల్మెట్ వినియోగం, వెనుక కూర్చునే వ్యక్తులు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, ముందు మరియు వెనుక సీట్లలో సీటు బెల్ట్ వినియోగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతివేగం, జిగ్‌జాగ్ డ్రైవింగ్, పాదచారుల భద్రత, వాహనాల ఓవర్‌లోడింగ్, జాతీయ రహదారులపై ప్రమాదకర పార్కింగ్, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయడం వంటి అంశాలపై ప్రజలకు వివరించారు.పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో జరిగిన వాస్తవ రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి ప్రమాదాల తీవ్రతను ప్రజలకు తెలియజేశారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, మృతుల కుటుంబ సభ్యులను గ్రామసభలకు ఆహ్వానించి వారి అనుభవాలను పంచుకునే అవకాశం కల్పించారు.గ్రామసభల్లో భాగంగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారుల కోసం ప్రత్యేక తీర్మానాలను ఆమోదించారు. వాటిలో "హెల్మెట్ లేకపోతే గ్రామంలో ప్రవేశం లేదు", "హెల్మెట్ లేకపోతే వాహనం నడపరాదు", "సీటు బెల్ట్ లేకపోతే వాహనం నడపరాదు" అనే నిర్ణయాలను ప్రజలు స్వచ్ఛందంగా ఆమోదించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని పోలీస్ అధికారులు కోరారు. "అరైవ్ అలైవ్" లక్ష్యంతో చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత అవగాహన పెంచుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 10

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఏఎంసీ డైరెక్టర్ కామన్‌పూర్ జాగరి సమ్మయ్య తల్లి జాగరి గట్టమ్మ ఇటీవల మృతి చెందగా, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ జాగరి గట్టమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఖమ్మంపల్లి గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు పర్శ ఓదెలు, హరిపురం సర్పంచ్ మెంగని తిరుపతి, మాట్ల రవీందర్, తన్నీరు రాజేశం, లక్కం ప్రభాకర్, గోసుకుల సదయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆధునిక భారతం ఆవిష్కరించిన నెహ్రూ

### ప్రజాస్వామ్య హత్యకు మోడీ సారథ్యం

### 12 ఏళ్ల సుదీర్ఘ పాలనపై జైరామ్ రమేశ్ ఎద్దేవా

న్యూఢిల్లీ,

ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఎన్నికైన ప్రధానుల్లో నిరంతరాయంగా సుదీర్ఘకాలం కొనసాగిన నేతగా మోదీ రికార్డు సృష్టించారు. దీనిపై ప్రతిపక్ష కాంగ్రెస్ స్పందిస్తూ మోదీపై విమర్శలు గుప్పించింది. ఆయన స్వయంప్రకటిత మైలురాయిని దాటారేమో కానీ, దేశానికి పెద్ద సమస్యగా పరిణమించారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. మోదీ పాలనకు కాకుండా దేశంలో ప్రజాస్వామ్య హత్యకు సారథ్యం వహిస్తున్నారని అన్నారు. 1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ఒక అద్భుతమైన మంత్రివర్గానికి అధ్యక్షత వహించి.. భారత ప్రధాని అయ్యారని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అరుదైన ఆ మంత్రివర్గం పాలనలో ఐదేళ్లలోనే ఆధునిక భారతం ఆవిర్భవించిందన్నారు. 560కి పైగా రాచరిక రాష్ట్రాలను శాంతియుతంగా భారత యూనియన్‌లో విలీనం చేశారని.. భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని అన్నారు. దేశంలోని జమీందారీ వ్యవస్థ రద్దు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్లు, నీటిపారుదల ప్రాజెక్టులు వంటి నిర్ణయాలతో దేశం ప్రపంచ వ్యవహారాల్లో ఒక శక్తిగా ఆవిర్భవించిందన్నారు. 1947-52 మధ్య నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు దేశం నెలకొల్పిన రికార్డులను మోదీ చరిత్ర నుంచి చెరిపేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. 1952, 1957, 1962 ఎన్నికల్లో నెహ్రూ భారీ మెజారిటీతో విజయం సాధించగా.. 2024లో మోదీకి కనీస మెజారిటీ కూడా రాలేదని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు.

# అక్రమ కేసులు, రాజకీయ కక్షసాధింపులను ప్రజలు తిప్పికొడతారు: బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 10



రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, అధికార దుర్వినియోగం చేసి ప్రజల హక్కులను కాలరాస్తున్న రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్ మాట్లాడుతూ, అక్రమ కేసులు బనాయించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పాలన సాగించాలనే ప్రయత్నాలను ఎవరూ సహించరని అన్నారు. ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు.మండల సీనియర్ నాయకుడు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, అడవి శ్రీరాంపూర్‌లో జరిగిన ఘటనలో అసలు నిందితుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ, అతడిని కాపాడేందుకు బీఆర్ఎస్ నాయకుడు పూదరి సత్యనారాయణ గౌడ్‌పై అక్రమ కేసులు నమోదు చేసి అసలు అంశాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.టీబీజీకేఎస్ నాయకుడు నాగలి సాంబయ్య మాట్లాడుతూ, నిందితులపై చర్యలు తీసుకోకుండా నిజం మాట్లాడుతున్న పూదరి సత్యనారాయణ గౌడ్‌పై చర్యలకు దిగడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని విమర్శించారు.బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇజ్జగిరి సాకేత్ మాట్లాడుతూ, పోలీస్ వ్యవస్థ ప్రజల భద్రత కోసం పనిచేయాల్సి ఉందని, ఏ రాజకీయ పార్టీకి లేదా నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. విధి నిర్వహణలో పక్షపాతం ప్రదర్శించే అధికారులపై భవిష్యత్తులో చట్టబద్ధమైన చర్యలు తీసుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.పార్టీ సీనియర్ నాయకుడు పుల్లెల కిరణ్ మాట్లాడుతూ, మంథని నియోజకవర్గంలో గతంలో జరిగిన కక్షపూరిత రాజకీయాలను ప్రజలు ఇంకా మరచిపోలేదని అన్నారు. అధికార బలంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే తగిన తీర్పు ఇచ్చారని, మళ్లీ అలాంటి రాజకీయాలను పునరావృతం చేయాలనే ప్రయత్నాలను ప్రజలు సహించరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల ప్రసాద్, ఆసం తిరుపతి, దామర శ్రీనివాస్, సైండ్ల సత్యనారాయణ, జాపతి శేఖర్, ధర్మల సంపత్, రొడ్డ శ్రీనివాస్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సమిష్టిగా పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు.

## భీమారంలో సీసీ కెమెరాల ప్రారంభం

### ప్రజల భద్రతకు మరింత బలోపేతం: మంత్రి వివేక్ వెంకటస్వామి

భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం , జూన్ 10:





మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణను మరింత పటిష్టం చేసే దిశగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి బుధవారం ప్రారంభించారు. ముందుగా ఈ సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన భీమారం మండల సర్పంచులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులకు మంత్రి వివేక్ వెంకటస్వామి శాలువాలతో సన్మానిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆధునిక కాలంలో సీసీ కెమెరాలు నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు నిర్భయంగా జీవించేందుకు నిఘా వ్యవస్థలు ఎంతో అవసరమన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజల భద్రతను మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ, సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడమే కాకుండా, నేరస్తులను గుర్తించడంలో పోలీసులకు ఎంతో సహాయపడతాయని చెప్పారు. ప్రజలు కూడా తమ ఇళ్లు, వ్యాపార సంస్థల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని భద్రతా చర్యల్లో భాగస్వాములు కావాలని సూచించారు.భీమారం మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు మరియు రద్దీ ప్రాంతాల్లో ఈ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో ట్రాఫిక్ పర్యవేక్షణ, నేరాల నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనకు వీలుకానుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భీమారం మండల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమారంలో ఘనంగా 'గ్రామ సభ'.. పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి వివేక్, సీపీ అంబర్ కిశోర్ ఝా

### పరిశుభ్రత, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి: మంత్రి వివేక్ వెంకటస్వామి

### డస్ట్‌బిన్ల విధానం, 'అరైవ్ అలైవ్' నిబంధనలపై ప్రజలకు అవగాహన, ప్రతిజ్ఞ

భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం , జూన్ 10:



మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో బుధవారం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహించిన



గ్రామ సభ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరవగా, రామగుండం పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిశోర్ ఝా విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. వేదికపై గ్రామ సర్పంచ్ ఉస్కమల్ల విజయలక్ష్మి తో పాటు, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య ,మంచిర్యాల డిసిపి భాస్కర్, జైపూర్ ఏ సి పి వెంకటేశ్వర్లు, సిఐ నవీన్, సిఐ కృష్ణ, ఎస్ఐ రాజేందర్ , కాంగ్రెస్ జిల్లా నాయకులు చేకుర్తి సత్య నారాయణ రెడ్డి, మండల అద్యక్షులు పోడెటి రవి, వివిద గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమారం గ్రామ సర్పంచ్ విజయ లక్ష్మి మాట్లాడుతూ మన గ్రామాన్ని మనమే శుభ్రం గా ఉంచు కోవాలని, రానున్న వర్షాకాలం లో ప్రజలకు వ్యాదులు రాకుండా ఇంటి లో నుండి వచ్చే చెత్త ను గ్రామ పంచాయతీ సేకరించే చెత్త వాహనం లోనే వేయాలని, బహిరంగ ప్రదేశాలలో వేయకూడదని గ్రామ అభిరుద్ధి కి అందరూ సహకరించాలని చెప్పారు . గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, రోడ్డు భద్రత నియమాలకు సంబంధించిన పలు కీలక పోస్టర్లను, అవగాహన పత్రాలను మంత్రి మరియు సీపీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఘనంగా 'ఎస్.డబల్యూ.ఏం రూల్స్ 2026' పోస్టర్ ఆవిష్కరణ:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నూతనంగా అమల్లోకి వచ్చిన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ "4 డస్ట్‌బిన్ల విధానం" (తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన చెత్త) కు సంబంధించిన వాల్ పోస్టర్లను మంత్రి వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇంటి వద్దే చెత్తను వేరు చేద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం' అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

**'అరైవ్ అలైవ్' తో రోడ్డు ప్రమాదాల నివారణ:**

రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై చేపట్టిన "ూతీతీఱజవ ూశ్రీఱజవ" (అరైవ్ అలైవ్) ప్రచార కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్లను సీపీ అంబర్ కిశోర్ ఝా ఆవిష్కరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోగలమని సీపీ పేర్కొన్నారు.

**అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ:**

సభకు విచ్చేసిన మంత్రి, సీపీ, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలందరూ చేతులు చాచి పర్యావరణ పరిరక్షణ, రహదారి భద్రతా నియమాలను నిష్ఠతో పాటిస్తామని సభ ముఖంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నత పోలీస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు మరియు భీమారం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మతిభ్రమించి మాట్లాడుతున్న పుట్ట మధు ఖబర్దార్: కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 10**

మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇటీవల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశిభూషణ్ కాచే, సురాయపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మాజీ ఏఎంసీ చైర్మన్ అజీమ్ ఖాన్ మాట్లాడుతూ చట్టం తన పని తాను చేసుకుంటుందని, పోలీసుల విధి నిర్వహణను రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. వ్యక్తిగత అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం తగదని, ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే చర్యలను సమర్థించడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్రంతో పాటు మంథని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుండగా, శ్రీను బాబు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తున్నారని




పేర్కొన్నారు. రాజకీయ ఉనికి కోసం నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని పుట్ట మధుకు సూచించారు. పోలీసు అధికారులపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల గౌరవం చూపాలని అన్నారు. భవిష్యత్తులో కూడా శ్రీధర్ బాబు, శ్రీను బాబుపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ప్రతిస్పందిస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: మంథని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 10**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని కూచిరాజుపల్లె 4, 5 వార్డుల్లో ప్రజా సమస్యలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో భాగస్వాములు కావాలని సూచించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనల మేరకు విద్య, వైద్యం, సంక్షేమం, మౌలిక వసతుల కల్పన రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి, మెప్మా సీఈఓ లావణ్య, కౌన్సిలర్లు ఎరుకల స్రవంతి, నూకల కమల్, జంబోజు శ్రీమతి సమ్మయ్య, కర్రు లింగయ్య, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత పెద్దపల్లి జిల్లాకు ప్రజలందరూ భాగస్వాములు కావాలి: డీసీపీ బి. రామ్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 10**

గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌ను బుధవారం ఆయన సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న యువకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స విధానంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారిని గుర్తించి నార్కోటిక్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన వారిని గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు 15 రోజుల పాటు డి-అడిక్షన్ సెంటర్‌కు పంపిస్తున్నామని తెలిపారు. అక్కడ వైద్య చికిత్సతో పాటు మానసిక మార్పు కోసం ప్రత్యేక కౌన్సెలింగ్ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గంజాయి సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, గంజాయి సేవించే వారిని గుర్తించి వారికి చికిత్స అందించడం ద్వారా మత్తు పదార్థాల వినియోగాన్ని తగ్గించే అవకాశం ఉందన్నారు. తమ పరిసరాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులు నిపుణులైన వైద్యుల సహకారంతో తిరిగి సాధారణ



జీవితంలోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్న డీసీపీ, డ్రగ్స్ రహిత పెద్దపల్లి జిల్లాను నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈగల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, నార్కోటిక్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, వైద్య అధికారులు, సిబ్బంది, డి-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స



పొందుతున్న వారితో కలిసి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆపదలో అండగా భీమా.. కుటుంబానికి రూ.2 లక్షల ఊరట.

**జైపూర్ భారతీయ స్టేట్ బ్యాంకు శాఖలో చెక్కు అందజేత:**



**అర్జున్ సమాచారం జూన్ 10 మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**

జైపూర్, మంచిర్యాల జిల్లా: జైపూర్ మండల కేంద్రంలోని భారతీయ స్టేట్ బ్యాంకు శాఖలో ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం కింద నమోదు చేసుకొని అనంతరం మరణించిన లబ్ధిదారురాలి నామినీకి రూ. 2 లక్షల భీమా చెక్కును అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకాల ద్వారా సాధారణ ప్రజలకు ఆర్థిక రక్షణ కల్పించడమే లక్ష్యమని బ్యాంకు అధికారులు తెలిపారు. వేమనపల్లి గ్రామానికి చెందిన ఎల్లిశాల మహేశ్వరి ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజనలో వార్షికంగా రూ. 436 చెల్లించి భీమా పొందారు. అనంతరం అనారోగ్యంతో మరణించగా, నామినీగా ఉన్న ఆమె భర్త ఎల్లిశాల వెంకటేష్‌కు రూ. 2 లక్షల భీమా చెక్కును భారతీయ స్టేట్ బ్యాంకు జైపూర్ శాఖ కార్యనిర్వహణాధికారి అమిత్ కుమార్, ఉప కార్యనిర్వహణాధికారి కె. సాయి అందజేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి అమిత్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు. కేవలం స్వల్ప మొత్తాన్ని వార్షికంగా చెల్లించడం ద్వారా కుటుంబ సభ్యులకు లక్షల రూపాయల భీమా రక్షణ లభిస్తుందని అన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని, అలాంటి సమయంలో ఈ భీమా పథకాలు ఆ కుటుంబానికి అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం చాలా మంది ఖాతాదారులు ఈ పథకాల ప్రాముఖ్యతను పూర్తిగా గుర్తించలేక నమోదు చేసుకోవడం లేదని, ప్రతి కుటుంబం కనీసం ఒక భీమా పథకంలో అయినా తప్పనిసరిగా చేరాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారులు, కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉప కార్యనిర్వహణాధికారి కె. సాయి మాట్లాడుతూ, భీమా అనేది కేవలం ఒక పథకం మాత్రమే కాదని, కుటుంబ భవిష్యత్తుకు రక్షణ కవచమని అన్నారు. ప్రజలు బ్యాంకులకు వచ్చి ఈ పథకాల గురించి పూర్తి వివరాలు తెలుసుకొని నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఖాతాదారుడు ఈ పథకాలలో చేరితే ఆపద సమయంలో కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. భీమా చెక్కు అందుకున్న ఎల్లిశాల వెంకటేష్ బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భార్య మరణంతో కుటుంబం విషాదంలో ఉన్న సమయంలో ఈ ఆర్థిక సహాయం కొంత ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**అర్జున్ సమాచారం జూన్ 10 మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**

జైపూర్ మండలం వాతావరణంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ విభాగాధికారి గణేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పర్యావరణ ఉత్సవాల్లో భాగంగా బుధవారం జైపూర్ మండలంలోని ముదికుంట గ్రామ శివారులో ఉన్న నీలగిరి తోటల సమీపంలో గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ అడవులు మానవాళితో పాటు సమస్త జీవరాశుల మనుగడకు ఎంతో అవసరమని తెలిపారు. చెట్లను నరకకుండా సంరక్షించుకోవాలని, ప్రతి ఇంటి పరిసరాల్లో వీలైనన్ని మొక్కలు నాటి పెంచాలని సూచించారు. భూగర్భ జలాలు పెరిగేందుకు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని చెప్పారు. అధికంగా ప్లాస్టిక్ వినియోగించడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. అడవి జంతువులను వేటాడటం నేరమని, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అవగాహన సదస్సు అనంతరం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో జైపూర్ పోలీసు అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జైపూర్ పోలీసు వలయాధికారి నవీన్, ఉప నిరీక్షకుడు భూమేష్‌లు అటవీ అభివృద్ధి సంస్థ విభాగాధికారి గణేష్, ముదికుంట గ్రామ సర్పంచ్ ఆకుల రవికుమార్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ అడవుల సంరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. కొందరు యువకులు మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వారికి ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణం పట్ల బాధ్యత పెరిగితే సానుకూల మార్పు వస్తుందని తెలిపారు. అనంతరం ముదికుంట అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ పనులు నిర్వహించిన సుమారు 130 మంది కూలీలకు అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పొట్లాలను పంపిణీ చేశారు. కూలీలు తవ్వే కందకాలను నిబంధనల ప్రకారం నిర్మిస్తే వర్షపు నీరు నిల్వ ఉండి



భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడుతుందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ అధికారులు, జైపూర్ పోలీసు అధికారులు, ముదికుంట గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, అటవీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం.. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి : ఏఓ అత్తే సుధాకర్

**భీమారం (మంచిర్యాల) :అర్జున్ సమాచారం ,జూన్ 10**

ప్రస్తుత వానాకాలం సాగు సీజన్‌లో పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భీమారం మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ తెలిపారు. భారత వాతావరణ శాఖ (ఐ ఏం డి ) హెచ్చరికల మేరకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షపాతం నమోదైనప్పటికీ, పంటలకు అత్యంత కీలకమైన ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాలు గణనీయంగా తగ్గే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో ఎక్కువ కాలపరిమితి గల సాంప్రదాయ పంటలు సాగు చేస్తే చివరి దశలో నీటి కొరత ఏర్పడి దిగుబడులు తగ్గడంతో పాటు రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు 140 నుంచి 150 రోజుల కాలపరిమితి గల వరి రకాల స్థానంలో 120 నుంచి 125 రోజుల్లో పండే స్వల్పకాలిక వరి వంగడాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. దీంతో వర్షాభావ పరిస్థితులు పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. అలాగే వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా మొక్కజొన్న, జొన్న వంటి తృణధాన్యాలతో పాటు పెసర, మినుములు, బొబ్బర్లు వంటి పప్పుధాన్యాలను సాగు చేయడం ద్వారా రైతులు లాభదాయకమైన దిగుబడులు పొందవచ్చన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనల మేరకు విత్తనాల ఎంపిక చేసుకుని పంటల ప్రణాళిక రూపొందించాలని, తద్వారా నష్టాలను నివారించుకోవచ్చని భీమారం మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ రైతులకు విజ్ఞప్తి చేశారు.



## లంబాడితండాలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్.. గుడుంబా, మద్యం స్వాధీనం




**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 10**

బెల్లంపల్లి రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున లంబాడితండా గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టిన పోలీసులు జగారి అంకులు అనే వ్యక్తి వద్ద నుంచి 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే అజ్మీరా శేఖర్ వద్ద నుంచి 180 ఎంఎల్ సామర్థ్యం గల 144 ఓసీ మద్యం సీసాలు, రెండు డెక్కన్ వైట్ ఫుల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 20 మోటార్‌సైకిళ్లు, రెండు ఆటోలు, రెండు ట్రాక్టర్ల పత్రాలను తనిఖీ చేసి వాహనదారులకు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సీఐ హోనుక్ గ్రామస్తులతో మాట్లాడుతూ గుడుంబా తయారీ, విక్రయాలు చట్టవిరుద్ధమని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల గురిజాల ఎస్ఐ రామకృష్ణ, బెల్లంపల్లి-2 టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్‌తో పాటు బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: డీసీపీ బి. రామ్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 10**

మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి దర్గా ప్రాంగణంలో ఈగల్ ఫోర్స్, అటవీ శాఖ, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం, మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థ, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. మత్తు రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం



ఎంతో అవసరమని పేర్కొన్న వారు, కార్యక్రమంలో భాగంగా చందపల్లి దర్గా ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, ఈగల్ ఫోర్స్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక పెద్దలు, గంజాయి వినియోగదారులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA



# జాన్వీ కపూర్‌కు మరో భారీ అవకాశం..

ప్రస్తుతం వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉన్న జాన్వీ కపూర్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే దిశగా అడుగులు వేస్తున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. 'పెద్ది' చిత్రం తర్వాత ఆమె ఓ భారీ స్థాయి భయానక కథా చిత్రంలో నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు రాహి అనిల్ బర్వే దర్శకత్వం వహించనున్నట్లు సమాచారం. గతంలో భయానక కథాంశంతో రూపొందిన 'తుంబాడ్' చిత్రంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న ఆయన, ఇప్పుడు మరో వినూత్నమైన కథతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భయానక చిత్రాల నిర్మాణంలో తనదైన ముద్ర వేసుకున్న ఈ దర్శకుడి కొత్త ప్రయత్నంపై ఇప్పటికే సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.



# అదే సెంటిమెంట్ నిజమవుతుంది!



సూపర్‌స్టార్ కృష్ణ కుటుంబం నుంచి మరో వారసుడు సినీరంగంలోకి అరంగేట్రం చేస్తున్నారు. అతనే ఘట్టమనేని జయకృష్ణ. దివంగత రమేష్‌బాబు తనయుడైన జయకృష్ణ 'శ్రీనివాస మంగాపురం' చిత్రంతో కథానాయకుడిగా పరిచయమవుతున్నారు. ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ సమర్పణలో జెమినీ కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతి నేపథ్యంలో ఫ్యామిలీ ఎమోషనల్‌డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి అజయ్‌భూపతి దర్శకుడు. జూలై 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై భారీ హైప్‌ని క్రియేట్ చేశాయి. తొలి చిత్రమైనా హీరో జయకృష్ణ చక్కటి పరిణతితో కూడిన నటనను కనబరిచాడని, పోరాట ఘట్టాలు మొదలుకొని, డైలాగ్ డెలివరీ వరకూ ప్రతీ విషయంలో పరిపక్వత ప్రదర్శించాడని చిత్రబృందం ఆనందం వ్యక్తం చేస్తున్నది.

# సిద్దుగాడి ప్రేమకథ

మనోజ్‌కుమార్, మోహన సిద్ధి, శృతి శంకర్ ప్రధానపాత్రధారులుగా రూపొందుతున్న యువతరం ప్రేమకథ 'సిద్ధుగాడి లవ్‌స్టోరీ'. రమేశ్ చెరుకూరు దర్శకుడు. సావిత్రమ్మ నిర్మాత. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ప్రముఖ దర్శకులు ఏ.కోదండరామిరెడ్డి, బి.గోపాల్, వీఎన్ ఆదిత్య, వి.సముద్ర, రామ్‌ప్రసాద్, నిర్మాతలు వి.దామోదరప్రసాద్, అశోక్‌కుమార్, టి.ప్రసన్నకుమార్ ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. సందేశంతో కూడిన ఈ ప్రేమకథ ప్రేక్షకులను తప్పక ఆకట్టుకుంటుందని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని దర్శకుడు రమేశ్ చెరుకూరు చెప్పారు. సొంతూరిని వదిలి, దూరప్రాంతాలకు వెళ్లిన వారి జీవితాలకు ఈ కథ మరింత దగ్గరగా ఉంటుందని హీరో మోహనసిద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ చిత్రానికి మాట లు: మొండెం శ్రీధర్, కెమెరా: దోసడ యాదగిరి, సంగీతం: ఆదిత్య





# నియంతపై సమరభేరి

క్రూరుడైన ఓ నిరంకుశ పాలకుడి నుంచి స్వజనులను, మాతృభూమిని విముక్తి చేయడానికి ఓ సాహసి తిరుగుబాటు జెండా ఎగరేస్తాడు. ఆధిపత్యాన్ని ఎదిరిస్తూ అత్యంత ప్రమాదకరమైన ప్రయాణాన్ని మొదలుపెడతాడు. ఈ క్రమంలో అతనికి ఎదురైన సవాళ్లేమిటి? తన వారి స్వేచ్ఛకోసం అతను చేసిన పోరాటం ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానాలు దొరకాలంటే 'సంబరాల ఏటిగట్టు' సినిమా చూడాల్సిందే అంటున్నారు మూవీ మేకర్స్.సాయిదుర్గతేజ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా పీరియాడిక్ చిత్రానికి రోహిత్ కేపీ దర్శకత్వం వహిస్తున్నారు. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మాతలు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఇటీవలే ముంబైలో కీలక షెడ్యూల్ పూర్తయింది. ఇందులో ఓ ప్రముఖ బాలీవుడ్ నటుడు పాల్గొన్నాడని, 'హనుమాన్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత తమ సంస్థ నుంచి వస్తున్న ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినందిస్తుందని, సాయిధరమ్‌తేజ్ పాత్ర అత్యంత శక్తివంతంగా సాగుతుందని మేకర్స్ తెలిపారు.



# ఇంకాస్త ఆలస్యంగా జైలర్-2?

సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో వచ్చిన 'జైలర్' సినిమా బాక్సాఫీస్ వద్ద రజనీ స్టామినా ఏంటో తెలియజేసింది. ప్రస్తుతం ఆ సినిమాకు సీక్వెల్‌గా 'జైలర్-2' రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం తమిళ మీడియాలో వినిపిస్తున్నది. 'జైలర్-2' రఫ్‌కట్ చూశాక, కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌ని రీషూట్ చేయాలనే నిర్ణయానికి మేకర్స్ వచ్చారట. 'జైలర్'లో రజనీ మార్క్ మాస్ ఎలివేషన్స్ ఉన్నా.. యాక్షన్ సీక్వెన్సులు మాత్రం సహజసిద్ధంగా ఉంటాయి. కానీ 'జైలర్-2' యాక్షన్ సీక్వెన్స్‌లో అసహజత్వం గోచరించడంతో రీషూట్ నిర్ణయానికి మేకర్స్ వచ్చినట్టు వినికిడి. ఈ కారణంగా ఈ సినిమా విడుదల తేదీ కూడా మారే అవకాశం ఉందని తమిళ మీడియా కోడై కూస్తున్నది. నిజానికి 'జైలర్-2'ను సెప్టెంబర్‌లో విడుదల చేయాలనుకున్నారు. ఈ తాజా పరిణామాల వల్ల దీపావళి కానుకగా విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్టు సమాచారం.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ ఘనంగా నిర్వహణ



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 10

ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీలో సర్పంచ్ మెంగని సమత తిరుపతి అధ్యక్షతన గ్రామసభ ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అందుతున్న సేవలు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి, అడ్డూరి మోహన్, బండారి రవీందర్, యార సునిత రాజిరెడ్డి, గ్రామ ప్రజలు, వివిధ శాఖల అధికారులు ఎల్లంపల్లి ఏఈ హరికృష్ణ, గీర్డ్ ఏఈ శ్రేయా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వప్న, మెడికల్ అండ్ హెల్త్ పీహెచ్ఎన్ గ్రేస్ మణి, ఏడబ్ల్యూహెచ్ అనుష, జీపీఓ భాస్కర్, వ్యవసాయ ఏఈవో శేషిదర్, లైన్‌మన్ అమీర్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, శ్వేత, ఏఈవో వంశీ తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లోనే ప్రీ-ప్రాథమిక విద్య నిర్వహించాలి -- అధికారులకు వినతిపత్రం





అర్జున్ సమాచారం జూన్ 10 మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

మంచిర్యాల జిల్లా, లక్షెట్టిపేట -- దండేపల్లి మండలాలు అంగన్వాడీ కేంద్రాలలోనే ప్రీ-ప్రాథమిక విద్యతో పాటు ప్రధానమంత్రి పాఠశాలల కార్యక్రమాలను నిర్వహించాలని, ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ దండేపల్లి మండల మండల విద్యాశాఖ అధికారి, మండల తహసీల్దార్ మరియు లక్షెట్టిపేట సమగ్ర శిశు అభివృద్ధి సేవల ప్రాజెక్టు అధికారి గార్లకు అంగన్వాడీ కార్యకర్తల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, వ్యకాస జిల్లా కార్యదర్శి కనకారపు అశోక్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పుస్తకాలు, దుస్తులు విక్రయిస్తున్న యాజమాన్యాల గుర్తింపు రద్దు చేయాలి

అర్జున్ సమాచారం జూన్ 10 మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



జైపూర్ మండలం కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు నిర్వహిస్తూ అధిక రుసుములు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జైపూర్ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి. సికిందర్ మాట్లాడుతూ, అనేక ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులు చదువుతున్న పాఠశాలల్లోనే పుస్తకాలు, మెడపట్టీలు, నడుముపట్టీలు, చెప్పులు, దుస్తులు మరియు ఇతర విద్యా సామగ్రిని కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయని అన్నారు. ఇందుకోసం వేలాది రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పాఠశాలల ఆవరణలోనే పుస్తకాలు, దుస్తులు మరియు ఇతర వస్తువులను విక్రయిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆయా పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న పాఠశాలలపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కోరింది.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరం

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 10




నేటి యువత గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు బానిసలై తమ విలువైన భవిష్యత్తును, కుటుంబాల ఆనందాన్ని నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పోలీస్ శాఖకు సహకరించాలని రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన -- 99 రోజుల ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా బుధవారం రత్నాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీలు, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ లింకులు, సోషల్ మీడియా మోసాల ఉచ్చులో పడొద్దని సూచించారు. అనుమానాస్పద కాల్స్ లేదా లింక్‌లకు స్పందించవద్దని, సైబర్ మోసాలకు గురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వేధింపులు ఎదురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. ప్రజల సహకారంతోనే నేరరహిత, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

# ఖబర్దార్ పుట్ట మధు.. శ్రీధర్ బాబు జోలికి వస్తే సహించం: తొట్ల తిరుపతి యాదవ్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 10



రామగిరి మండలం సెంటినరి కాలనీ టౌన్‌లోని శ్రీపాద ఐఎన్‌టీయూసీ భవనంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇటీవల చేసిన వ్యాఖ్యలు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ శ్రేణులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలను కలిచివేశాయని



అన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ప్రజా సంక్షేమం కోసం దేశ విదేశాల్లో తెలంగాణకు గుర్తింపు తీసుకొస్తూ పనిచేస్తుంటే, ఆ పనిని జీర్ణించుకోలేక వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైంది కాదన్నారు. రాజకీయాల్లో హుందాతనం పాటించాలని, వ్యక్తిగత దూషణలు మానుకోవాలని సూచించారు. శ్రీధర్ బాబు, శ్రీను బాబు, కాంగ్రెస్ నాయకత్వంపై అనుచిత పదజాలం ఉపయోగించడం సరికాదని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో వ్యవహరించాలని అన్నారు. చట్టపరమైన అంశాలపై పోలీసు శాఖ, న్యాయస్థానాలు తమ విధులు నిర్వర్తిస్తాయని, వాటిని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించే ప్రయత్నాలు చేయవద్దన్నారు. మంథని నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ నాయకులపై నిరాధార ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు ప్రజాస్వామ్యబద్ధంగా తిప్పికొడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్, సెంటినరి కాలనీ టౌన్ అధ్యక్షుడు పెద్ది సమ్మయ్య, మాజీ జడ్పీటీసీలు ఎల్లే రామ్మూర్తి, మైదం వరప్రసాద్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య, సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ కోర్‌కొప్పుల సత్యనారాయణ గౌడ్, ధర్మకర్తల మండలి సభ్యుడు రేకుంట్ల రవి, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం, రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు, రాజాపూర్ సర్పంచ్ పుల్లల భాగ్యలక్ష్మి, సుందిళ్ల సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, ఆదివారంపేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్, కొండ దివ్య సుధాకర్‌తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపసర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్ట మధు తీరు మార్చుకోకపోతే రాజకీయంగా ప్రజలే బుద్ధి చెబుతారు: ముత్తారం కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 10



ముత్తారం మండల కేంద్రంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు జగన్‌మోహన్‌రావు, ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా మాట్లాడుతూ మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, యువ నాయకుడు శ్రీను బాబుపై ఏకవచనంతో, అనుచిత పదజాలంతో మాట్లాడడం బాధాకరమని అన్నారు. అడవి శ్రీరాంపూర్‌లో జరిగిన వ్యక్తిగత సంఘటనను రాజకీయ రంగు పులిమి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో గ్రామ పెద్దలు తీసుకున్న నిర్ణయాలను కూడా రాజకీయ కోణంలో చూడడం పుట్ట మధు వక్రబుద్ధికి నిదర్శనమని విమర్శించారు. వ్యక్తిగత కుటుంబ విషయాలను ప్రచార మాధ్యమాల ద్వారా బహిర్గతం చేయడం సమంజసం కాదని, అలాంటి చర్యలు బాధిత కుటుంబాలను మరింత మానసిక వేదనకు గురిచేస్తాయని అన్నారు. మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే పుట్ట మధు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడిగా అభివృద్ధి అంశాలపై మాట్లాడాలని, వ్యక్తిగత విమర్శలు, అసభ్య వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు. ఇకనైనా తన వైఖరి మార్చుకోకపోతే మంథని ప్రజలే రాజకీయంగా తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందమర్రిలో జర్మన్ భాషా శిక్షణ కేంద్రం ప్రారంభం

### తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం : మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి

అర్జున్ సమాచారం జూన్ 10 మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

మంచిర్యాల జిల్లా తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. మందమర్రి పట్టణం లోని ఇల్లందు క్లబ్‌లో తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్, ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే విదేశీ భాషలపై పట్టు సాధించడం అత్యంత అవసరమని అన్నారు. ముఖ్యంగా జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో నైపుణ్యం కలిగిన యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఆ అవకాశాలను తెలంగాణ యువత సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా భాషా శిక్షణతో పాటు నైపుణ్యాభివృద్ధి, వృత్తి మార్గదర్శకత్వం, విదేశీ ఉద్యోగ అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జర్మన్ భాషా శిక్షణ కేంద్రం ద్వారా యువతకు ప్రపంచ స్థాయి అవకాశాల ద్వారాలు తెరుచుకుంటాయని, విదేశీ ఉపాధి సాధనలో ఇది కీలక వేదికగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ యువత ప్రతిభ, సామర్థ్యాలపై పూర్తి విశ్వాసం ఉందని పేర్కొన్న మంత్రి, ఈ శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో మరింత ప్రోత్సాహాన్ని అందించడంలో ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.